భారీ తగ్గింపు ధరలతో శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 13 : టీజీఎస్ ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్‌లోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోల నుంచి శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాములకు భారీ తగ్గింపుతో ప్రత్యేక బస్సులను అందుబాటులో తీసుకువచ్చింది. ఈ అవకాశాన్ని అయప్పస్వాములు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం జ్యోత్స్న సూచించారు. ప్రత్యేక ప్యాకేజీలతో నడిచే బస్సుల్లో ఆడియో, వీడియో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇద్దరు వంట మనుషులు ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించినట్లు పేర్కొన్నారు. బుకింగ్ కోసం ఆర్మూర్ -7382843133, బోధన్ -9849500725, నిజామాబాద్ -9959226022, బాన్సువాడ -9491105706, కామారెడ్డి -7382843747 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

ఖలీల్‌వాడి, డిసెంబర్ 13 : నగరంలోని మానిక్‌భవన్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శుక్రవారం సైకిళ్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైద్యుడు ఎం.భూంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, గౌరీ శంకర్, ఉపాధ్యక్షుడు వీరబ్రహ్మం, స భ్యులు గిరీశ్‌కుమార్, చంద్రశేఖర్, రమేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

'మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డు' ఆవిష్కరణ

ఫ్యామిలీ కార్డును ఆవిష్కరిస్తున్న ఏసీపీ

ఖలీల్‌వాడి, డిసెంబర్ 13: రోగులకు తగ్గింపు ధరలతో మెరుగైన వైద్య సేవలను అందించడానికి మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డు ఎంతో ఉపయోగపడుతుందని మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి చేతుల మీదుగా మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.

పెద్దమొత్తంలో ఇసుక డంపులు సీజ్

పొతంగల్, డిసెంబర్ 13 : మండలంలోని కొడిచర్లలో అనుమతి లేకుండా మూడు చోట్ల ఏర్పాటుచేసిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు శుక్రవారం జప్తు చేశారు. పక్కా సమాచారం మేరకు సుమారు 50 ట్రాక్టర్ల ఇసుక డంపులను జప్తు చేసినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

PUBLIC NOTICE

Public in general are hereby informed that My client Ankam Laxman S/o. A. Narsaiah, age 60 Years, Occ: Business, R/o. Vinayaknagar, Nizamabad has entered into an agreement of Sale on 04.12.2024 in respect of land in SY.No.267/1/2 to the extent of Ac,1.35 gts., situated at Secundrapur Shivar, Nizamabad and paid a considerable amount to the vendor and got executed an agreement of sale. This is to call upon to general public that my client's vendor Kalakadi Suresh is the son of Kalakadi Oddanna, and apart from my clients vendor who is the legal heir of K.Oddanna if any person claim as heir to the above said property or blood related they may come forward with the authenticated document within a week of this publication failing which my client will proceed in purchasing the property, as per record available.

Sd/- T.GANGADHAR, Advocate
Dubba, Gurbabadi Road,
Nizamabad Cell: 9849107614

విద్యార్థిని చితకబాదిన టీచర్‌పై కేసు నమోదు

వినాయక్‌నగర్, డిసెంబర్ 13 : జిల్లాకేంద్రంలోని దుబ్బ జడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి విద్యార్థిని జి.అశ్విత్‌ను టీచర్ కల్పన ఈనెల 5న చితకబాదిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విద్యార్థిని తల్లిదండ్రులు 6న మూడో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేయకుండా 14 రోజులు ప్రిలిమినరీ సమయం ఉంటుందని, విచారణ చేపట్టి కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారని బాధితులు గురువారం మధ్యాహ్నం మీడియాకు వెల్లడించారు. దీంతో పోలీసులు ఉరుకులు, పరుగులు పెట్టి గురువారం రాత్రి బాధితులను పిలిపించి, సదరు టీచర్‌పై ఆగమేఘాల మీద కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

బాధితులకు పోలీసుల ఫోన్..

బాధితులు మీడియాకు తెలిపిన కథనం ప్రకారం.. మూడో టౌన్ పోలీసులు గురువారం రాత్రి విద్యార్థిని తల్లి శైలజకు ఫోన్ చేసి, అర్జంట్‌గా స్టేషన్‌కు రప్పించి, మొదటగాఇచ్చిన ఫిర్యాదు అలాగే ఉండాలని సూచించారు. తమ కూతురికి చేయి విరిగిందని ఈవిషయాన్ని పేర్కొంటూ మళ్లీ ఫిర్యాదు చేస్తామని బాధితులు కోరగా.. అలా కుదరని పోలీసులు చెప్పడంతో బాధితులు స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. మళ్లీ అదేరోజు రాత్రి బాధితులకు ఫోన్ చేసి స్టేషన్‌కు రావాలని సూచించగా.. తాము మరోచోట బంధువుల ఇంట్లో ఉన్నామని చెప్పారు. 'మీరు ఎక్కడ ఉన్నారో చెప్పండి, మేము అక్కడికే వస్తాం, పిటిషన్ కూడా మేము రాశాము. మీరు సంతకం చేస్తే సరిపోతుంది' అని పోలీసులు బాధితులను ఫోన్ చేసి పట్టుబట్టారు. దీంతో బాధితులు మళ్లీ స్టేషన్‌కు వెళ్లగా.. పోలీసులు వారు రాసిన ఫిర్యాదుపై సంతకం చేయాలని సూచించగా.. తామే ఫిర్యాదు రాసి ఇస్తామని పట్టుబట్టడంతో పోలీసులు తమ ప్లాన్‌ను విరమించుకోవాల్సి వచ్చిందని బాధితులు తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసేందుకు 14 రోజుల సమయం పడుతుందని చెప్పిన ఎస్సై.. ఆగమేఘాలపై టీచర్‌పై కేసు నమోదు చేసిన పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

'మీ-సేవ' నుంచి మరో తొమ్మిది రకాల సేవలు

కంఠేశ్వర్, డిసెంబర్ 13 : మీ సేవ కేంద్రాల్లో 9 రకాల నూతన సర్వీసులను అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా మేనేజర్ కార్తీక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి 6, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుంచి రెండు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజన్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయని వివరించారు.

రైల్వేస్టేషన్‌లో వదిలేసిన బ్యాగు బాధితుడికి అప్పగింత

వినాయక్‌నగర్, డిసెంబర్ 13 : నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో బంగారు నగలు, నగదు ఉన్న బ్యాగును ఓ ప్రయాణికుడు శుక్రవారం మరిచిపోయాడు. రైల్వే సిబ్బంది బ్యాగును గుర్తించి, బాధితుడికి అందజేశారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ప్లాట్‌ఫాంపై శుక్రవారం విధులు నిర్వహిస్తున్న జీఆర్పీ సిబ్బంది బ్యాగును గమనించి, తెరిచి చూడగా.. రూ.1.08 లక్షల నగదు, 1.5 తులాల బంగారు గొలుసు, అర తులం ఉంగరం, సెల్‌ఫోన్, ఏటీఎం ఉన్నాయి. ఏటీఎం కార్డు ఆధారంగా జగిత్యాల జిల్లాకు చెందిన మామిడాల నర్సయ్య బ్యాగుగా గుర్తించి, బాధితుడిని నిజామాబాద్ రైల్వేస్టేషన్‌కు రప్పించి అందజేశారు. ముంబై నుంచి ట్రైన్‌లో వస్తుండగా నిజామాబాద్ స్టేషన్‌లో బ్యాగును మరిచిపోయినట్లు బాధితుడు తెలిపాడు. బ్యాగును అప్పగించిన రైల్వేసిబ్బందిని కుబేరుడు, సీనా నాయక్, ఆర్పీఎఫ్ సిబ్బంది పాషాను ఎస్సై సాయిరెడ్డి అభినందించారు. బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

తాజా కూరగాయలతో భోజనం అందించాలి

- అదనపు కలెక్టర్ అంకిత్
- చందూర్, మోస్రా పాఠశాలల తనిఖీ

మైనార్టీ గురుకులంలో వంటగదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

చందూర్ (మోస్రా), డిసెంబర్ 13: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన చందూర్, మోస్రా మండలాల్లో పర్యటించారు. ముందుగా చందూర్‌లో పలు కాలనీల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. వంటశాలలోని కూరగాయలు, వండుతున్న ఆహారం, పరిసర ప్రాంతాలు, వాటర్ ప్లాంటును పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి సిలబస్‌పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాజా కూరగాయలతో భోజనం అందించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్, మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. గోవూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ శాంత, ఎంపీడీవో నీలావతి, ఎంపీవో మధురిమ, మోస్రా మండల ప్రత్యేకాధికారి రమేశ్ ఉన్నారు.

బీజేపీ నాయకుల వినతిపత్రం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చందూర్‌కు వచ్చిన అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్‌తోపాటు తహసీల్దార్ శాంతకు వినతిపత్రం అందజేశారు.

బీడీ కార్మికులకు పింఛన్లు పెంచాలి

తహసీల్దార్ ఆఫీస్ వద్ద నిరసన వ్యక్తంచేస్తున్న బీడీ కార్మికులు

రుద్రూర్, డిసెంబర్ 13 : బీడీ కార్మికులకు ఎలాంటి షరతులూ లేకుండా రూ. 4వేల జీవనభృతి వెంటనే అందించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసీ) జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వర్ని మండల కేంద్రంలో బీడీ కార్మికులతో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి తరలివెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో బీడీ కార్మికులకు రూ.4వేలు జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకూ అమలుచేయడంలేదన్నారు. అధికారంలో వచ్చిన వందరోజుల్లో అందిస్తామని చెప్పి, బీడీ కార్మికులను మోసం చేశారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జీవనభృతి ఇవ్వాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భూమేశ్, మేఘన, గంగామణి, సావిత్రి, సుజాత, గౌసియా బేగం, ఫాతిమా, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సంబురాలు

జిల్లా కేంద్రంలోని హరిత ఇందూర్ ఇన్ హోటల్‌లో గురువారం రాత్రి కింగ్స్ టెంపుల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జననం,దైవసందేశాన్ని పంచేలా నాటికలు ప్రదర్శించారు. అనంతరం కింగ్స్ టెంపుల్ శామ్యూల్ పట్టా, మెర్లిన్ పట్టా ఆత్మీయులు పాస్టర్ ప్రవీణ్ గుమ్మడి, సుమ గుమ్మడి క్రీస్తు సందేశాన్ని అందించారు. క్యాండిల్ వెలిగించి కేక్ కట్ చేసుకుని సంబురాలు చేసుకున్నారు.

-కంఠేశ్వర్, డిసెంబర్ 13

విద్యుత్ ఉద్యోగుల ధర్నా

కంఠేశ్వర్, డిసెంబర్ 13 : ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విద్యుత్ ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఇందుకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఉద్యోగులు మధ్యాహ్న భోజనం సమయంలో పవర్‌హౌస్‌లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారి తోట రాజశేఖర్ మాట్లాడుతూ ..విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరముందన్నారు. ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో డిస్కంల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో విద్యుత్ జేఏసీ నాయకులు రాజేందర్‌గౌడ్, పూదరి గంగాధర్, ఆర్.బాలేశ్‌కుమార్, కాశీనాథ్, నాంపల్లి అశోక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఇందల్వాయి యువకుడు

డిచ్‌పల్లి, డిసెంబర్ 13 :మహబూబాబాద్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 13 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు ఇందల్వాయికి చెందిన కోటాల శ్రీకర్ ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సొప్పారి వినోద్ శుక్రవారం తెలిపారు. శ్రీకర్ ఎస్సెస్సార్ జూనియర్ కళాశాలలో (సీఈసీ, ప్రథమ) చదువుతున్నట్లు పేర్కొన్నారు.

ఎస్సారెస్పీకి పూర్వవైభవం తెస్తాం

- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ఎస్సారెస్పీని పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

మోర్తాడ్, డిసెంబర్ 13: శ్రీరాం సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లకు పూర్వవైభవం తీసుకువస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎస్సారెస్పీ నీటిసామర్థ్యం 112 టీఎంసీల నుంచి 80 టీఎంసీలకు పడిపోయిందని, అత్యాధునికి టెక్నాలజీతో ఎస్సారెస్పీలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుని ఎస్సారెస్పీకి పూర్వవైభం తీసుకువస్తామని చెప్పారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు. దశల వారీగా ఈ పనులు చేపడతామని చెప్పారు. ప్యాకేజీ 20, 21, 22, 27 పనులు త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాలమోహన్‌రెడ్డి, నాయకులు తాహెర్‌బిన్ హందాన్, అన్వేశ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బట్టీలను దూరంగా ఏర్పాటు చేసుకోవాలి

రెంజల్, డిసెంబర్ 13: పొగాకు బట్టీలను జనావాసాలకు దూరంలో ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని కందకుర్తి గ్రామంలో పొగాకు సాగు చేసే రైతులతో శుక్రవారం ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలుష్య నియంత్రణ శాఖ ఆదేశాల మేరకు పొగాకు సాగు చేసే రైతులు బట్టీల ఏర్పాటుకు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. మాజీ సర్పంచ్ ఖలీంబేగ్, మాజీ ఎంపీటీసీ అసద్‌బేగ్, రైతు నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Kadavath Santhosh S/o. Lalya, Age: 41 Yrs, Occ: Business, R/o. H.No.6-74, D.B. Thanda (V) Dharpally (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Kadavath Nirmala W/o. Santhosh. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF PROPERTY -A

The Open plot Lies in Survey No.511/ঙ6/1, situated at Chengal Village of Bheemgal Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Chengal, under the jurisdiction of Regn.Sub District Bheemgal and Registration District Nizamabad Admeasuring total site Area: **2818.44 Sq.fts or 313.16 Sq.Yds or 261.83 Sq.Mtrs**

Bounded as below: North: Road, **South:** Land of Vendor (Kadavath Santhosh) **East:** Land of Guguloth Chander, **West:** Open Plot of Vendor (Kadavath Santhosh)

SCHEDULE OF PROPERTY - B

The Open plot Lies in Survey No.511/ঙ6, situated at Chengal Village of Bheemgal Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Chengal, under the Jurisdiction of Regn.Sub District Bheemgal and Registration District Nizamabad Admeasuring total site Area: **2820.01 Sq.fts or 313.33 Sq.Yds or 261.19 Sq.Mtrs**

Bounded as Below: North: Road, **South:** Land of Vendor (Kadavath Santhosh) **East:** Open Plot of Vendor (Kadavath Santhosh) **West:** Open Plot of Vendor (Kadavath Santhosh)

SCHEDULE OF PROPERTY - C

The Open plot Lies in Survey No.511/ঙ6/1/1, situated at Chengal Village of Bheemgal Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Chengal, under the Jurisdiction of Regn.Sub District Bheemgal and Registration District Nizamabad Admeasuring total site Area: **2820.51 Sq.fts or 313.39 Sq.Yds or 262.02 Sq.Mtrs**

Bounded as Below: North: Road **South:** Open Plot of Vendor (Kadavath Santhosh) **East:** Open Plot of Vendor (Kadavath Santhosh) **West:** Open Plot of Vendor (Kadavath Santhosh)

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

ఏర్గట్ల, డిసెంబర్ 13: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు గుమ్మిర్యాల్ గ్రామంలో జీపీ కార్యదర్శి రామకృష్ణ, కారోబార్ మారుతి నిర్వహిస్తున్న సర్వేను ఎంపీవో శివచరణ్ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి దరఖాస్తుదారుని ఫొటో, ఇల్లు కట్టుకునే స్థలం ఫొటోలను మొబైల్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి వస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

మెండోరా పోలీస్ స్టేషన్ వద్ద ..

బాల్కొండ/ ముప్కాల్, డిసెంబర్ 13: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోచంపాడ్ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ బాల్కొండ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సాగర్ యాదవ్, మెండోరా మాజీ ఎంపీపీ భర్త బురుకల కమలాకర్, పోచంపాడ్ మాజీ సర్పంచ్ మిస్బవొద్దీన్‌ను ఆయా మండలాల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. దీనిని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అరెస్ట్‌లతో భయపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్/చందూర్, డిసెంబర్13: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంఈవో రాజగంగారాంకు వినతిపత్రం అందజేసినట్లు సీఐటీయూ నాయకుడు వెంకట్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ఈనెల 16,17 తేదీల్లో మధ్యాహ్న భోజనం అందించబోమని తెలిపారు. హెచ్ఎంలు గమనించాలన్నారు. చందూర్ మండల కేంద్రంలో ఇన్‌చార్జి ఎంఈవో మురళీకృష్ణకు కార్మికులు వినతిపత్రం అందజేశారు.

ఆర్మూర్‌లో ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

పాస్‌పోర్ట్ పోయినది

★నేను కొండపల్లి గోసం జలందర్ తండ్రి కొండపల్లి గోసం జలాల్, ఇ.నెం.3-45 గ్రా॥ & మం॥ నందిపేట్, జి॥ నిజామాబాద్ తెలంగాణ రాష్ట్రం మా యొక్క పాత ఇంటి నుండి కొత్త ఇంటికి మారే సమయంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. T8991623 ఎక్కడో పడిపోయినది. కావున దొరికిన వారు నెంబర్స్‌కి సంప్రదించండి సెల్: 99081 75397
NTZ-338353

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-327118

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

కత్తి పోట్ల ఘటనలో ఒకరి రిమాండ్

నవీపేట, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని స్టేషన్ ఏరియా గ్రామ పంచాయతీ పరిధిలో ఇరు వర్గాల మధ్య ఇటీవల చోటుచేసుకున్న కత్తి పోట్ల ఘటనలో శుక్రవారం కడియాల రమేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు. ఎస్సై వినయ్ కథనం మేరకు.. స్టేషన్ ఏరియాకు చెందిన కానిస్టేబుల్ యాదగిరి, ఆయన భార్య ఇందిరా కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. పాతకక్షలను దృష్టిలోఉంచుకొని నాలుగు రోజుల క్రితం ఇరు కుటుంబాల సభ్యులు ఘర్షణకు దిగారు. అరవింద్‌పై కత్తితో దాడి చేసిన కడియాల రమేశ్, యాదగిరి, గంగాధర్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కడియాల రమేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా యాదగిరి, గంగాధర్ పరారీలో ఉన్నట్లు వివరించారు.

ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలి

బాల్కొండ, డిసెంబర్ 13: ఎవరైనా ఈవ్ టీచింగ్ చేస్తే షీ టీమ్‌కు సమాచారమివ్వాలని సబ్‌డివిజన్ షీ టీమ్ కానిస్టేబుళ్లు విఘ్నేశ్, సుమతి అన్నారు. కిసాన్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీ టీమ్ నంబర్ 8712659795కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. హెచ్ఎం రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకుడికి గాయాలు

నవీపేట, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని దర్యాపూర్ తండా వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ రెంజల్ మండల నాయకుడు కాశం సాయిలుకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు. రెంజల్ మండలం కల్యాపూర్‌కు చెందిన కాశం సాయిలు బైక్‌పై నవీపేటకు వచ్చి తిరిగి వెళ్తున్నాడు. దర్యాపూర్ తండా వద్ద ఎదురుగా వచ్చిన బైక్ సాయిలు బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో సాయిలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

బోధన్/రెంజల్/మాక్లూర్, డిసెంబర్ 14: తెలంగాణ బయాలజీ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇంగ్లిష్ మీడియంలో శ్రీజ ప్రథమ స్థానం, భవిత ద్వితీయ స్థానం సాధించారు. తెలుగు మీడియంలో లావణ్య, చంద్రశేఖర్‌కు సమాన మార్కులు సాధించి వారిద్దరూ ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. బోధన్ ఎంఈవో నాగయ్య, హైస్కూల్ హెచ్ఎం బాలచంద్రం, సీనియర్ ఉపాధ్యాయుడు నగేశ్ బాబు, తెలంగాణ బయాలజీ ఫోరం ప్రతినిధులు విద్యాసాగర్, రాము, భాస్కర్, వనిత, శ్రీకాంత్ పాల్గొన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ప్రశ్నా పత్రాలను ఎంఈవో కట్టా ఆంజనేయులు విడుదల చేశారు. ఎంపికైన నలుగురు విద్యార్థులను ఈనెల 17న జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని టీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. పీఆర్టీయూ మండలాధ్యక్షుడు తాళ్ల సోమ లింగంగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాక్లూర్ జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్రం సంబంధించి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ప్రథమ స్థానంలో ఆర్.మనోజ్ఞ, ద్వితీయ స్థానంలో ఎస్.అర్జున్ నిలిచారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం భారతి, ఫోరం మండల కన్వీనర్ సురేశ్ తద